## ఎ.పి.యస్.ఆర్టీసీ వారు టెండర్ ప్రకటన

నం.M2/122(4)/2017-RM(G)

రీజనల్ మేనేజర్ వారి కార్యాలయం,
గుంటూరు, తేదీ.28.07.2017

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, గుంటూరు రీజియన్ పరిధిలో గుంటూరు – విజయవాడ (పెదకాకాని) వద్ద, విజయవాడ – గుంటూరు (వారధి) వద్ద, గుంటూరు – తెనాలి (బి.ఆర్. స్టేడియం) వద్ద, తెనాలి-గుంటూరు(చెంచుపేట) వద్ద విజయవాడ-తెనాలి (వారధి) వద్ద, గుంటూరు-నరసారావుపేట(హౌసింగ్ బోర్డు) వద్ద, గుంటూరు-చిలకలూరిపేట(చుట్టుగుంట) వద్ద, చిలకలూరిపేట – గుంటూరు (కళామందిర్ మరియు యడ్లపాడు) వద్ద నాన్ స్టాప్ సర్వీసులకు బస్సులో ఎక్కిన ప్రయాణికులకు టిక్కెట్స్ ఇచ్చుటకు సిబ్బంది నియామకమునకు టెండర్స్ ఆహ్వానించబడినవి.

పై పేర్కొనబడిన పనికి సంబంధించి సెక్యూరిటీ డిపాజిట్ మరియు ఇతర నిబంధనలు:

1. టెండరు కాల పరిమితి 2 సంవత్సరములు, పరస్పర ఆమోదయోగ్యమైన షరతులపై మరియు నిర్వహణ నాణ్యత పై మరియొక సంవత్సరము పొడిగించబడును.
2. నియమించవలసిన సెమి స్కిల్డ్ పనివారల సంఖ్య :35
3. కోడ్ చేయవలసిన కనీస మొత్తం, పి.ఎఫ్ కోడ్ ఉన్నవారు :రూ.4,06,840/-
   పి.ఎఫ్ కోడ్ లేనివారు :రూ.4,07,435/-
4. కోడ్ కనీస మొత్తం కన్నా తక్కువ కోడ్ చేసిన పక్షంలో టెండర్ రద్దు పరచి ఇ.యం.డి ఫోర్ ఫీట్ చేయబడును.
5. జమ చేయవలసిన సెక్యూరిటీ డిపోజిట్:ఒక నెల రెమ్యునరేషన్ కు సమానమైన మొత్తం.
6. టెండర్ ఫారం తో చెల్లించ వలసిన కనీస ధరావత్తు:రూ.50,000/-(యాభై వేలు రూపాయలు మాత్రమే) ధరావత్తు మొత్తం ఎకౌంట్స్ ఆఫీసర్, ఎ.పి.యస్. ఆర్టీసీ, గుంటూరు వారి పేరున చెల్లుబాటు అగునట్లు డి.డి. ని తీసి, టెండర్ దరఖాస్తుతో పాటు జతపరచవలెను. డి.డి ల స్థానం లో చెక్కులు అంగీకరించబడవు.
7. విజేత అయిన టెండరు దారుడు నిర్దేశిత ప్రదేశంలో, నిర్ణయించిన సమయాలలో నాన్ స్టాప్ సర్వీసులలో బస్సు లో ఎక్కిన ప్రయాణికులకు టిక్కెట్స్ ఇచ్చుటకు సిబ్బందిని నియమించవలెను.
8. ఫోటో, సంతకం లేని మరియు అసంపూర్తిగా పూరించిన టెండరు ఫారంలు మరియు ధరావత్తు సొమ్ము నిమిత్తం తీసిన డి.డి. జత చేయని టెండర్ ఫారంలు అంగీకరించబడవు, అంతే కాకుండా ఈ ఐటంనకు సంబందించి ఎటువంటి అవకతవకలు జరిగిన దాని పర్యవసానంగా ధరావత్తు సొమ్ము స్వాధీనపరచుకొనబడును.
9. పి.ఎఫ్. కోడ్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
10. టెండర్ దారులు పి.ఎఫ్ కోడ్, ఇ.యస్.ఐ కోడ్ మరియు లేబర్ లైసెన్సు నకు సంబందించి నకలును టెండర్ ఫారం తో జతచేయవలెను, లేనిచో టెండర్ ఫారం చెల్లుబాటు కాదు.

.......2

11. టెండర్ దారులచే పై పని కొరకు నియమించబడు వ్యక్తులు 10 వ తరగతి విద్యార్హత కలిగిన వారై ఉండాలి.
12. టెండర్ ఫారం మరియు టెండర్ నిబంధనలు వెల రూ.1770/- లు (అక్షరముల పదిహేడు వందల డెబ్బై రూపాయలు) చెల్లించి గుంటూరు రీజియన్ లోని అన్ని డిపో కార్యాలయాలలో తేదీ 01.08.2017 నుండి 08.08.2017 వరకు అన్ని పనిదినాలలో కార్యాలయ పనివేళలు ఉదయం 10.30 గం.ల నుంచి సాయంత్రం 05.00 గం.ల వరకు పొందవచ్చును.
13. పూర్తి చేసిన టెండరు ఫారంలు రీజనల్ మేనేజర్ వారి కార్యాలయంలో ఉంచబడిన సీల్డ్ టెండరు బాక్స్ యందు 09.08.2017 న 10.00 గం. ల నుండి 14.00 గం.ల లోపు సీల్డ్ కవర్ నందు ఉంచి వేయవలెను. 14.00 గం.ల తరువాత వచ్చిన టెండర్ ఫారంలు అనుమతించబడవు.
14. అదే రోజు 15.00 గంటలకు టెండర్ బాక్స్ టెండర్ దారుల సమక్షంలో తెరచి విజేతను నిర్ణయించబడును.
15. ఎట్టి కారణం చూపకుండా టెండర్ ను రద్దు చేయుటకు సంస్థ కు పూర్తి స్వేచ్ఛ కలదు.
16. బస్సు స్టేషన్ లలో పనిచేయు సిబ్బంది మరియు సంస్థ లో పనిచేయు సిబ్బంది మరియు వారికి సన్నిహిత సంబందీకులు అయిన ఏ వ్యక్తి టెండర్ లో పాల్గొనరాదు.
17. విజేత అయిన టెండర్ దారుడు టెండర్ ఫారంతో పాటు ఇవ్వబడిన టెండరు నిబంధనలకు లోబడి పనిచేయవలెను.

రీజనల్ మేనేజర్
గుంటూరు

పై నకలును ఈ క్రింది వారికి తగు సమాచారం నిమిత్తం పంపటమైనది.

1. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయవాడ జోన్, విజయవాడ వారికి
2. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్స్, గుంటూరు మరియు నరసరావుపేట వారికి
3. డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్స్, గుంటూరు మరియు నరసరావుపేట వారికి
4. గుంటూరు రీజియన్ పరిధిలోని అన్ని డిపోల మేనేజర్ లకు, ఎ.టి.యం., యన్.టి.ఆర్ బస్ స్టేషన్, గుంటూరు మరియు ఏ.ఓ, గుంటూరు వారికి.
5. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రోడ్డు మరియు భవనముల శాఖ, గుంటూరు వారికి
6. మున్సిపల్ కమీషనర్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, గుంటూరు వారికి
7. తహసీల్దారు అర్బన్ మరియు రూరల్, గుంటూరు వారికి
8. మండల అభివృద్ధి అధికారి అర్బన్ మరియు రూరల్ వారికి
9. నోటిసు బోర్డు, రీజనల్ మేనేజర్ వారి కార్యాలయం, గుంటూరు